# Inauguration of Vijaya Dairy Parlour at AIIMS Bibinagar

వార్త

12 Sep 2026 - Page 9

## తెలంగాణ విజయ డైయిరి ద్వారా నాణ్యమైన పాల ఉత్పత్తులు



**బీబీనగర్, సెప్టెంబర్ 11,(ప్రభాత వార్త):**
మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం విజయ తెలంగాణ డెయిరి పార్లర్ ను ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత అగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయ తెలంగాణ డైయిరి ద్వారా నాణ్యమైన పాల ఉత్పత్తులు తయారు చేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ విజయ డైయిరి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ విజయ డైరీ పార్లర్ ప్రభుత్వ సంస్థ అని, నాణ్యత ప్రమాణులతో కూడిన పాల ఉత్పత్తులను అందించడం సంస్థ లక్ష్యమని అన్నారు. ఎయిమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగులకు విజయ డైరీ పార్లర్ ద్వారా నాణ్యమైన శుభ్రమైన పాల ఉత్పత్తులను అందించాలని లక్ష్యంతో ఎయిమ్స్ ఆసుపత్రిలో పార్లర్ ఏర్పాటు చేసినట్లు, విజయ డైరీ పార్లర్ ద్వారా అందించే ఉత్పత్తులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ మెడికల్ సూపర్డెంట్ మహేశ్వర్ రెడ్డి లక్కిరెడ్డి, అడ్మినిస్ట్రేటర్ సిద్ధార్థ రావు తెలంగాణ విజయ డైరీ సంస్థ అధికారులు మల్లయ్య, మల్లికార్జున్, డిజిఎం రాజకుమార్, అరుణ్ కుమార్ యోగిత్, ఆనంద్, కొమ్మిడి ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

Scan to Read Full Paper

ప్రభుత్వం అధికారం ఎచ్చ రండున్నర సంవత్సరాలు భుత్వాలు పూర్తిగా ఫలం అయినాయిస వాలక న్ను, నాయికులు సన్ను, జవన, ఎరుణ వాల్గ్గొన్నారు.

# బీబీనగర్ ఎయిమ్స్‌లో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభం

బీబీనగర్, సెప్టెంబర్ 11 (ఆంధ్రప్రభ) : బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో గురువారం విజయ తెలంగాణ డైరీ పార్లర్‌ను ప్రారంభించారు. ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమిత్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై పార్లర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. మహేశ్వర్ రెడ్డి, డిప్యూటీడైరెక్టర్ (అడ్మిన్) సుధీర్ కుందు, ఫ్యాకల్టీ ఇన్-ఛార్జ్ సిద్ధార్థ రావు పాల్గొన్నారు. విజయ డైరీ తరపున జనరల్ మేనేజర్ శ్రీనివాసరాజు, మేనేజర్లు మల్లయ్య, మల్లికార్జున్, డీజీఎం రాజు కుమార్, అరుణ్ కుమార్, యోగిత్ ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అమిత్ అగర్వాల్ మాట్లాడుతూ విజయ డైరీ ప్రభుత్వ సంస్థ నాణ్యమైన పాల ఉత్పత్తులు అందిస్తుందనే నమ్మకంతోనే ఎయిమ్స్‌లో అనుమతి ఇచ్చాం. ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి బంధువులకు స్వచ్ఛమైన, నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. నిర్వాహకులు పరిశుభ్రత, నాణ్యత విషయంలో రాజీపడకుండా సేవలు అందించాలని సూచించారు. రోగులు, సిబ్బంది పార్లర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



2026-09-12 | Nalgonda | Page 8
Source: epaper.prabhanews.com

నమస్తే తెలంగాణ

# ఎయిమ్స్‌లో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభం

బీబీనగర్, సెప్టెంబర్ 11 : మండల పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో విజయ తెలంగాణ డెయిరీ పార్లర్‌ను శుక్రవారం ఎయిమ్స్ డైరెక్టర్ డా.అమితా అగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విజయ డెయిరీ ప్రభుత్వ సంస్థ కావడంతో నాణ్యమైన పాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయనే ఉద్దేశంతో ఎయిమ్స్‌లో పార్లర్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఎయిమ్స్‌కు వచ్చే రోగులు, వారి సహాయకులు, సిబ్బందికి పార్లర్ అందుబాటులో ఉండటం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విజయ డైరీ యాజమాన్యం నాణ్యమైన ఉత్పత్తులతో పాటు పరిశుభ్రత, మెరుగైన సర్వీస్ అందించాలని సూచించారు. రోగులు, వారి సహాయకులు పార్లర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ లక్కిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, డిప్యూటీ అడ్మినిస్ట్రేటర్ సుధీర్ కుందు, ఫ్యాకల్టీ అడ్మినిస్ట్రేటర్ సిద్ధార్థరావు, విజయ తెలంగాణ డైరీ జీఎం శ్రీనివాసరాజు, మల్లయ్య, మల్లికార్జున్, డీజీఎం రాజ్ కుమార్, అరుణ్ కుమార్, యోగిత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



విజయ డెయిరీ పార్లర్‌ను ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ డా.అమితా అగర్వాల్

12/09/2026 | Yadadri | Page : 2
Source : https://epaper.ntnews.com/

epaper.eenadu.net

# ఎయిమ్స్‌లో విజయ డెయిరీ పార్లర్

బీబీనగర్, న్యూస్‌టుడే: బీబీనగర్ ఎయిమ్స్‌లో విజయ డెయిరీ పార్లర్‌ను ఎయిమ్స్ డైరెక్టర్ అమిత అగర్వాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎయిమ్స్‌కు వచ్చే రోగులకు ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ మహేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ అడ్మిన్ సుధీర్ కందు, ఫ్యాకల్టీ అడ్మినిస్ట్రేటర్ సిద్ధార్థరావు, ఎయిమ్స్ సిబ్బంది, తెలంగాణ విజయ డెయిరీ జీఎం శ్రీనివాసరాజు, మల్లయ్య, మల్లికార్జున, డీజీఎం రాజుకుమార్, అరుణ్ కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

Date : 12/09/2026 EditionName : TELANGANA ( YADADRI BHUVANAGIRI ) PageNo : 03